రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.27, వంకాయ రూ.23, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.65, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.40, దొండ రూ.18, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.13, సొర కాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.25, మునగ రూ.30, కందగడ్డ రూ.35, బీట్ రూట్ రూ.28, కీర రూ.28, బీన్స్ రూ.45, క్యాప్సి కమ్ రూ.70. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నూతన కమిటీ ఎన్నిక



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కాలనీ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో అధ్యక్షుడిగా పాశం సురేం దర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పల్లె దయా కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా ముప్పిడి లింగ స్వామి గౌడ్, వేణుగోపాల్ గుప్తా, జనరల్ సెక్రె టరీగా సతీష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీగా ఎస్. సాయిబాబా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జం గారెడ్డి, కల్చరల్ సెక్రటరీగా వాసుదేవ్, ట్రెజర ర్‌గా మదన్‌మోహన్ గుప్తా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరి ష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మూసీ పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్తం చేశాం

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ శంకర్‌న గర్, మూసీకి ఆనుకొని ఉన్న కాలనీవాసులను అప్రమత్తంగా ఉండాలని మలక్‌పేట జీహెచ్ ఎంసీ డీసీ అలీ తెలిపారు. ఆదివారం మూసీ పరీవాహక ప్రాంతాలలో ఉన్న కాలనీల పరిస్థి తులపై హైడ్రా, ఇంజినీరింగ్ అధికారులు ఆరా తీశారు. మూసీకి ఆనుకొని ఉన్న కాలనీవాసులు ఏమైనా ఇబ్బందులు ఉంటే జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీసులకు సమాచారం ఇవ్వాల న్నారు. జీహెచ్ఎంసీ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని సూచించారు.

మ్యాన్‌హోళ్ల మూతలు తెరవొద్దు

చాదర్‌ఘాట్: భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యం లో మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని మలక్‌పేట జలమండలి సబ్ డివిజన్-1 డిప్యూటీ జనరల్ మేనేజర్ హస్మత్ అలీ తెలి పారు. ఆదివారం ఆయన ఓల్డ్‌మలక్‌పేటలోని వివిధ మ్యాన్‌హోళ్లను పరిశీలించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంపు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. సివరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్‌హోళ్లను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన బొమ్మల శ్రీకాంత్

గోల్కొండ: తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలు ప్రత్యేకతలతో కూడుకున్నాయని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు బొమ్మల శ్రీకాంత్ ఆదివారం గవర్నర్‌ను కలిసి ఎల్లమ్మ తల్లి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు జరు పుకొనే పండుగలు ఎన్నో ప్రత్యేకతలతో ఉన్నా యన్నారు. బోనాల పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని తమ కోసం కాకుండా మహిళలు రాష్ట్ర సుభిక్షం కోసం ఈ పండుగ చేసుకుంటారన్నారు. సమితి సలహాదారులు బి.సాయిబాబాచారి, వీర్‌సింగ్ తదితరులున్నారు.

25న చలో వేములవాడ

మహేశ్వరం: మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం తలపెట్టిన చలో వేములవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు వాడికల పాం డయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధి అమీర్‌పేటలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. కాపుల సమస్యల పరి ష్కారం కోసం కలిసికట్టుగా ముందుకుసా గాలని సూచించారు. వేములవాడ వరకు నిర్వ హించనున్న ర్యాలీకి భారీగా తరలిరావాలని కోరారు. సంఘం నాయకులు కృష్ణ, వి.సిద్ధులు, శ్రీశైలం, శ్రావణ్, సత్యం, కుమార్, యాదయ్య, చంద్రయ్య, ప్రవీణ్‌పటేల్ పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గన్‌ఫౌండ్రీ: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభిరా వుపేటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూల్చివేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేముల వాడ మదన్‌మోహన్ డిమాండ్ చేశారు. బషీ ర్‌బాగ్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ జయశంకర్ విగ్రహాన్ని పెట్టేందుకు ఏర్పా టు చేసిన గద్దెను కూల్చివేయడం దారుణ మన్నారు. ఈ ఘటనకు పాల్పడిన అధికారు లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బోనమెత్తి.. భక్తితో సమర్పించి

బోనాలు సమర్పించేందుకు వస్తున్న బాలాపూర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థినులు





దిల్‌సుఖ్‌నగర్ ఆధ్యా ఇంటర్, డిగ్రీ కాలేజీలో..

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఆదివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ బోనాలు సమర్పించారు. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ ఆలయాల్లో అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



మూసారంబాగ్ దుర్గా రాజరాజేశ్వరి ఆలయంలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పూజలు



వనస్థలిపురంలో మంత్రి సీతక్క





ఎన్టీఆర్‌నగర్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



గడ్డిఅన్నారంలో.. కాంగ్రెస్ మలక్‌పేట ఇన్‌చార్జి షేక్ అక్బర్



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న డీసీపీ చైతన్యకుమార్



ఓల్డ్‌మలక్‌పేట పోచమ్మ దేవాలయంలో డీసీపీ చైతన్యకుమార్, అడిషనల్ డీసీపీ శ్రీకాంత్‌ను సన్మానించిన నిర్వాహకులు



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్



పూజలు నిర్వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్



మన్సూరాబాద్ పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డినగర్‌లోని బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



విష్ణునగర్ నల్లపోచమ్మ దేవాలయంలో పూజల్లో ఏసీపీ శ్రీనివాస్, భిక్షపతి యాదవ్



పూజలు చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్



మన్సూరాబాద్‌లో బోనాల ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ, సీఐ సూర్యనాయక్

నాగోలు: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యదవ్, సీఐ సూర్యనా యక్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడ పరిధిలో సర్వే నెంబర్ 58 దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం తరపున ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలు, డ్రగ్స్ నియంత్రణ ఇతర అసాఘింక కార్యక్రలా పాలు జరగవన్నారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ విష్ణుచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులు అందజేస్తున్న శ్రీనివాస్‌యాదవ్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న నీరంకిరవి

హస్తినాపురం: ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని మీకోసం మేమున్నాం ఫౌం డేషన్ చైర్మన్ నారగోని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేశ్‌గుప్తానగర్ కాలనీలోని నల్లపోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం లోహి మాలయ ఆసుపత్రి వైద్యులు గిరిప్రసాద్, ఉమాకాంత్, వినయ్‌రెడ్డి, జ్యోతి, సురేష్, సుమయ్య, శ్రీరేఖ, మేనేజర్ బండ్ల గణేశ్‌గౌడ్, రవిఫేమ్ పాల్గొన్నారు.


న్యూ మారుతినగర్‌లో..

నాగోలు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేటలోని న్యూ మారుతినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరంకి రవి అన్నారు. ఆదివారం కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలనీలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో ప్రభాకర్, శ్రీనివాస్ కృష్ణ, రవి కేశవ్, అరుణ్ కుమార్, శంకర్, సత్తయ్య, రమేష్, సుజాత పాల్గొన్నారు.

నేడు పాతబస్తీలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

చార్మినార్: పాతబస్తీలో 21న నిర్వహించే అమ్మ వారి ఘటాల సామూహిక ఊరేగింపునకు పోలీ సులు అదనపు బలగాలతో బందోబస్తును కొన సాగించనున్నారు. ఇప్పటికే అవసరమైన పోలీసు బృందాలను రంగంలోకి దింపి శాంతి భద్రత లను పర్యవేక్షిస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం



సాక్షి, సిటీబ్యూరో: బోనాల పండగ నేప థ్యంలో ఆదివారం లాల్‌దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని సెయింట్ జాన్ అంబులెన్స్ సర్వీస్ సెక్రటరీ డాక్టర్ ఎం.మ హేంద్ర కుమార్, డైరెక్టర్ వి.వి.వి.ఎస్.మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి సాయం త్రం వరకు పలువురికి ఉచిత వైద్య సేవలు అం దించామని.. గాయపడినవారికి తక్షణమే చికిత్స చేశామని వెల్లడించారు. డాక్టర్ నీరజా లక్ష్మి, సీనియర్ అధ్యాపకులు మోహ్సిన్, రాజ్ కుమార్ సింగ్ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించినట్లు వివరించారు.

క్రీడలకు ప్రోత్సాహం



పోటీలను ప్రారంభిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహి స్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియే షన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం బండ్లగూడ నాగోల్‌లోని రీజనల్ ఆఫీస్ సెంట్రల్ వాటర్ బోర్డ్‌లో తారావిస్ మాక్స్వెల్ ఆధ్వర్యంలో జరిగిన అస్మిత ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ పోటీలను ఆయన జెం డా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగోలు సీఐ సూర్యనాయక్, ఇంటర్నేనల్ బ్యాడ్మిం టన్ ప్లేయర్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కోశా ధికారి హర్ష, శ్రీకాంత్ మన్నేర్, లారినే, శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శాకంబరి సేవ



అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని కుర్తాళ పీఠం ఆదిప రాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో శాకంబరి సేవ నిర్వహిం చారు. మహిళలతో లలిత శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడు తూ..శ్రావణమాసంలో అమ్మవారికి లక్ష గాజుల పూజ సేవ జరుగుతుందన్నారు. అతి శక్తిమంత మైన, మహిమాన్వితమైన వారాహి ప్రత్యంగిరా హోమాలకు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన క్షేత్రంఅ ని, ప్రతినిత్యం దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారన్నారు. కూరగాయలను సోమవారం సాయంత్రం ఐదు గంటలకి వితరణ చేస్తామ న్నారు. ఈ పూజల్లో విఠల్ శర్మ, సువర్ణలత, అరుణ, హేమంత్, విశ్వనాథ్,, సాయి, నిఖిల్, కృష్ణ రామకృష్ణ, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

నిత్యం.. మునక ఖాయం





భారీ వర్షానికి ఎల్‌బీనగర్ పరిధిలోని పలు కాలనీలు నీట మునిగాయి. ప్రతిరోజు సాయంత్రం కురుస్తున్న వర్షానికి గంటల తరబడి వరద పారుతుండటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. వివిధ బస్తీల్లో మ్యాన్‌హోళ్లు నిండి మురుగు ఏరులై పారుతోంది. ఆదివారం కురిసిన వర్షంతో నాగోలు సాయినగర్ కాలనీ, అల్కాపురి చౌరస్తా, బండ్లగూడ మన్సూరాబాద్ రోడ్డు, అయ్యప్పకాలనీలో భారీగా వరద చేరి చెరువులను తలపించాయి.

– నాగోలు